# నవభూమి హైదరాబాద్

27 ఫిబ్రవరి,2025 గురువారం | పేజీలు:12

www.epaper.navabhoomi.in




## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు
# అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి







**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-%××%కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టవిటీ) సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్‌లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.

## వేములవాడ అభివృద్ధిని
# కొనసాగించాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** లిఆలయ అభివృద్ధికి కేసిఆర్ హయాంలో 250 కోట్లు ఖర్చు చేశాం సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరుపొందింది.. చేనేత కార్మికుల కోసం కేటీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారు వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత వేములవాడ: ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణకు కొంగుబంగారం లాంటి రాజరాజేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే చేనేత జిల్లాగా పేరు పొందిందని, చేనేత కార్మికుల కోసం నాడు మంత్రిగా కేటీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం లేదని, తద్వారా సిరిసిల్ల మళ్లీ ఉరిసిల్లగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని సూచన చేశారు. సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ వేధింపులు ఎక్కువయ్యాయని, కేటీఆర్ ఫోటో పెట్టుకున్నందుకు టీ స్టాల్ ను తీసేయించిన దుర్మార్గపు ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఇంత భేదభావం అక్కరలేదని, తక్షణమే ఇట్లాంటి కక్షపూరిత వ్యవహారాలను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు

## జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతో
# 2 ప్రాణాల బలి

**కార్వాన్-నవభూమి:** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల నిర్లక్ష్యంతో రెండు నిండు ప్రాణాలు బలయ్యాయి. చెరువును శుభ్రం చేసేందుకు అందులోకి దిగిన తండ్రీ కొడుకులు నీట మునిగి చనిపోయారు. ఈ ఘటన బుధవారం హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని హుడాపార్కు చెరువులో జరిగింది. హుడా పార్కు చెరువును శుభ్రం చేసేందుకు ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేసే మహ్మద్ ఖరీమ్ (38) అందులోకి దిగాడు. శివరాత్రి సందర్భంగా పాఠశాలకు సెలవు ఉండడంతో స్థానికంగా 9వ తరగతి చదువుతున్న ఖరీమ్ కొడుకు సోహెల్ (15) కూడా తండ్రికి సాయం చేసేందుకు చెరువులోకి దిగాడు.

వీరిద్దరూ చెరువులో గడ్డిని తొలగిస్తుండగా, లోతైన ప్రాంతానికి వెళ్లిన సోహెల్ అక్కడ బురదలో ఇరుక్కుపోయి నీట మునిగాడు. అతడిని కాపాడేందుకు వెళ్లిన తండ్రి ఖరీమ్ కూడా బురదలో చిక్కుకుపోయి నీట మునిగి ప్రాణాలు విడిచాడు. తోటి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. బీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అరగంట వ్యవధిలో రెండు మృతదేహాలను వెలికి తీశారు.

## ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:**-మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి ఖమ్మం కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు బుధవారం తెల్లవారుజామున మల్లేశ్వర స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు,పంచామృతాలతో అభిషేకం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు,ఆలయ కమిటీ ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,వారికి తీర్ధ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.వారితో పాటు యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## ఎంపీ వద్దిరాజు కూసుమంచిలో పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:**-మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు ఖమ్మం జిల్లా కూసుమంచి గణపేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతులు కొబ్బరికాయలు కొట్టి శివపార్వతులకు భక్తి ప్రపత్తులు,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారికి జ్ఞాపికలు అందజేసి,కండువాలతో గౌరవించారు,తీర్థ ప్రసాదాలిచ్చి, ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి, ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ పేరిట పూజలు

### జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి

### మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**వైరా ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:**-రాష్ట్ర ప్రజలు సబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయం లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## తాండూర్ కోటేశ్వర దేవాలయంలో పట్నం ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** తాండూర్ పట్టణంలోని కోటేశ్వర దేవాలయం, భూ కైలాస్, బసవేశ్వర నగర్ లోని చేరువేంటి ఈశ్వరుడి లో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పరమశివుడికి హరతులు ఇచ్చి మొక్కులు చెల్లించి, పరమశివుడి కృపా కటాక్షాలు తాండూర్ ప్రజలపై ఎల్లవేళలా ఎండాలని ఆకాంక్షించిన పట్నం మహేందర్ రెడ్డి

## కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

**దమ్మపేట ఫిబ్రవరి 26 నవభూమి:** దమ్మపేట మండలం వడ్లగూడెం శ్రీస్వయంభూ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి,

## నేటి బాలలే రేపటి పౌరులు-రేపటి లక్ష్యం మరువరాదు

### ■ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:**-నేటి బాలలే భావి భారత పౌరులని భారతావని సారథులై భావితరాన్ని నడిపిస్తారని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికారిక యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన కళ్యాణ్ నగర్ వెంచర్ శ్రీ సారథి నగర్ సొసైటీ లోని శ్రీ ఆదర్శ ఫౌండేషన్ లోని అనాథ శరణాలయాన్ని సందర్శించి అనాథ పిల్లలతో అధిక సమయాన్ని వెచ్చించి వారితో గడిపి పిల్లల హక్కులు- చదువు,సంక్షేమం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించి రేపటి లక్ష్యం మరువరాదని వారికి చెప్పారు.వారితో సరదాగా గడిపారు. అనంతరం వారికి తన స్వంత (సౌజన్యముతో) ఖర్చులతో ఆటవస్తువులు తో పాటు బట్టలు అందజేశారు. ఈ సందర్భముగా అనాథపిల్లలు సంతోషం తో కేరింతలు కొట్టారు. అనాథ శరణాలయానికి బియ్యము, పండ్లు , కూరగాయలు పంపిణీ చేశారు.అనాథ పిల్లలతో గడపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అన్నారు ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి కృతజ్ఞత తెలియజేశారు.. కార్యక్రమములో శ్రీ ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు,సంఘసేవకులు మాచర్ల పీటర్ పాల్, వినోద్ కుమార్,నాగరాజు, భరత్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## శివనామ స్మరణతో మార్మోగిన చిన్న గోల్కొండ శివాలయం





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిది:**-శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ శివాలయంలో మాజీ సర్పంచ్ గుర్రం అనంతరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేకమైన పూజలతో అభిషేకాలతో శివాలయంలో శివనామ స్మరణతో మారుమోగింది, శివాలయంలోని ప్రత్యేకంగా అభిషేకాలు చేయిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిచిన భక్తులు. గుర్రం అనంతరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా భక్తి భవనులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తామని అన్నారు, ఈ ఆలయంలో ప్రతి ఒక్కరూ వచ్చి హిందు సాంప్రదాయపరంగా స్వామివారిని కోల్వాలని అన్నారు, శివరాత్రి రోజున ఈ శివాలయానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంత వాసులు కూడా స్వామివారిని దర్శించుకుంటారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న చిన్నల్లు పెద్దలు పాల్గొన్నారు

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని

# ఘనంగా నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్

### ■ బ్లాక్ ఆఫీస్ చేజర్స్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వాహణ





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లో నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ చేజర్స్ ఆధ్వర్యంలో హయత్ నగర్ బస్టాండ్ వెనుక గల బ్లాక్ ఆఫీస్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, నుపురా ఎంటర్ ప్రైజెస్ అధినేత సత్యం, వివేరా హాస్పిటల్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, వివేరా హాస్పిటల్ జనరల్ మేనేజర్ నక్క రంజిత్ గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంటరీ బిజెపి జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ సాగర్, ఐఏఎస్ అకాడమీ నిర్వాహకుడు జగత్, పి జె వై రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, హయత్ నగర్ జ్ఞానచైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యం స్పాన్సర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అఖిల్ యాదవ్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఈ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాము ఈ టోర్నమెంట్లో 50 టీములు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద.. పదిహేను వేల రూపాయల నగదు, రన్నర్ అప్ కు 8000 రూపాయల నగదుతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఆఫీస్ చేజర్స్ నిర్వాహకులు అఖిల్ యాదవ్, విజయ్, శ్రావణ్, భగత్, రక్షిత్,కిషోర్, తిరుమలేష్, నిఖిల్ యాదవ్ ,హరికృష్ణ, సాయి యాదవ్, పనిష్ యాదవ్, శ్రీనివాస్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్ వర్క్స్‌లలో నిష్ణాతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

### ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం నుండి..

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:-** శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఎంతటి ఉన్నతస్థాయి పరిజ్ఞానైనా ఉపయోగించి సొరంగంలోని వారిని బయటకు తీయాలన్న రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాలానుసారం న్యూఢిల్లీతోపాటు, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో టన్నెల్ వర్క్స్ లో నిష్ణాతులైన వారిని ప్రత్యేకంగా పిలిపించారు. నేడు ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , టీఎస్ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ, లు సహాయ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా లెఫ్టినెంట్ కల్నల్ హోర్వల్, ఎన్డీఆర్ఎఫ్ డి ఐ జి మోహెన్సన్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె ప్రసాద్, రాబిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్ మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్ కురేషి ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలను మంత్రులు సమీక్షించారు. డి బిఎం వరకు చేరే మార్గాలను సహాయక బృందాలు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రులకు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా వున్న బురద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన బాలానగర్ సీఐ నరసింహా రాజు

- స్థానిక ప్రజల మన్నలను పొందుతున్న సీఐ
- ప్రజా శ్రేయస్సుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు
- శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానికులకు వివరించారు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** నేరాల నియంత్రణ కై సిసి టీవీల ఏర్పాటు కోసం బాలానగర్ సిఐ నరసింహా రాజు విశేష కృషి చేశారు. బాలానగర్ సీఐ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన ప్రజా శ్రేయస్సుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కమ్యూనిటీ పోలీసింగ్, స్థానిక సంక్షేమ సంఘ సభ్యులతో సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికై కృషి చేస్తున్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజల భద్రత, సంక్షేమానికి నిరంతరం పోలీసు సిబ్బంది పని చేస్తున్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానికులకు వివరిస్తూ వాటిని ప్రతి ఒక్క కాలనీలో ఏర్పాటు చేసుకోవాలని, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నచో అవి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. బాలానగర్ జోన్ లో గడిచిన ఆరు మాసాలలో అత్యంత ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఘనత సిఐ నరసింహా రాజుకు దక్కింది. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు, వ్యాపార సంస్థలు, వివిధ సంఘాల వారు ముందుకు వచ్చేలా సీఐ రాజు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను తెలుసుకొని సైబరాబాద్ సీపీ



అవినాష్ మహంతి కూడా ఆయనను అభినందించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేర నియంత్రణలో సీసీ టీవీలు కీలక అవడంతో వాటిపై సిద్ధ పెట్టి వాటి కసం కృషి చేశారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమే. కొన్ని నెలల నుంచి పోలీస్ శాఖలో సాంకేతికత ఆధారంగా కేసులను దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. దేని కోసం కావలసిన సాంకేతిక సహకారం అందిస్తామని సీఐ నరసింహారాజు సూచించడంతో, పెద్ద సంఖ్యలో ప్రజలు ముందుకు వచ్చారు. అంతేకాక ప్రతి రోజు సెక్టార్ వారీగా కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ స్థానిక ప్రజల మన్నలను పొందుతున్నారు.

# శివరాత్రి సందర్భంగా భక్తులకు పండ్ల పంపిణీ

### మతసామరస్యాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకులు జమీర్ అహ్మద్
### ఏసీపీ కేపీవీ రాజుకు పండ్లను అందజేసిన యువ నాయకుడు




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో శివరాత్రి పురస్కరించుకుని మతసామరస్యం వెల్లివిరిసింది. యువజన కాంగ్రెస్ నాయకులు జమీర్ అహ్మద్ ఉపవాస దీక్షలు ముగించిన భక్తులకు పండ్ల పంపిణీ చేసి మతసామరస్యం చాటుకున్నారు. మున్సిపల్ కేంద్రంలోని సుమారు వంద కుటుంబాలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజును ఘనంగా సన్మానించి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా జమీర్ అహ్మద్ మాట్లాడుతూ శివరాత్రి పురస్కరించుకొని పండ్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. మతాలు వేరైన మనుషులంతా సమానమని దేశంలో ఉన్న మనమంతా ఒక్కటే అని చాటుకునేలా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మత సామరస్యాన్ని చాటుకున్న జమీర్ అహ్మద్ ను ప్రజలు అభినందించారు.

# మహా శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బండి రమేష్

- కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్







**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐడిఎల్ చెరువు రోడ్ లోని పాప గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్ నె%శీ%. 3, 6 పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలను దర్శించుకుని శివలింగానికి పాలు, తేనె మరియు నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి, పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని "ఓం నమః శివాయ వంటి మంత్రాలను పఠిస్తు రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారన్నారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య, వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్, మైసయ్య యాదవ్, సంధ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లిఖార్జున్ స్వామి దర్శించుకున్న : బిజెపి నాయకులు రావుల శేషగిరి

**నవభూమి/కుత్బుల్లాపూర్-** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శైల మల్లికార్జున స్వామివారి సన్నిధానం లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు



# అడవి ప్రాంతం అంతటా తునికాకు సేకరణకు చర్యలు చేపట్టాలి

**గుండాల ఫిబ్రవరి 26 నవభూమి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ, ఆధ్వర్యంలో గుండాల మండల రేంజర్ నరసింహ రావు కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్లం రాజు అధ్యక్షతన వాయించగా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ముఖ్యంగా తునికాకు యూనిట్లను వేలంపాటలు నిర్వహించి గాని, ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా గాని తునికాకు సీజన్ ప్రారంభించాలని, ముఖ్యంగా మోడం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని తద్వారా ఆదివాసీలకు ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని, 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని,

# మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావులు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవ భూమి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామం పాత శివాలయం, దీనబంధు కాలనీ లలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి, పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని ఓం నమః శివాయ వంటి మంత్రాలను పఠిస్తు, రాత్రంతా మేల్కొని జాగరణ తో భజన లలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రాద్రించాననివారు తెలిపారు

## ”భారత మాత ముద్దు బిడ్డ పోరాటాల తెలంగాణ ఆణిముత్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి–** తన జాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు అద్దం అసామాన్య జీవుల ఆత్మబంధువు మాదిగకు మహెూన్నత స్థితి ప్రదాత నిరంతర పోరాటాల యోధుడు సమాజ తటాకంలో పరిమళాలు వెదజల్లే పద్మం మన మంద కృష్ణ “పద్మశ్రీ మంద కృష్ణ శుభాకాంక్షలు! (ఫైల్ ఫొటో – తెలంగాణ ఏర్పాటు బిల్లు పార్లమెంటులో పాస్ అయిన వెంటనే “తెలంగాణ– భవిష్యత్తు ప్రణాళిక” అనే టైటిల్ తో తెలంగాణ ఉద్యమకారులుగా రేపటి తెలంగాణలో పాలన పై మంద కృష్ణ మాదిగతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మీట్ ది ప్రెస్ పెట్టిన సందర్భం

## మహాశివరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక అతిథిగా దేప భాస్కర్ రెడ్డి దంపతులు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** అల్కాపురి ఎల్బీనగర్ లోని శృంగేరి జగద్గురు ఆధ్వర్యంలో భ్రమరాంబ మల్లికార్జున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం రోడ్ నెంబర్ 11 లో మహాశివరాత్రి పురస్కరించుకొని 2007 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా 19 సంవత్సరాల కానుండి నిర్వహిస్తున్నాము. ఉదయం 5 గంటల నుండి మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకాలు సాయంత్రం బస్మాభిషేకం పుష్పార్చన రాత్రి 7 గంటల 30 నిమిషాలకు, శాంతి కళ్యాణం శివపార్వతులకు రాత్రి 11 గంటలకు జరిగినది, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరుపబడినది. 27వ తారీకు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఆలయ నిర్వాదికారి కోవిడి శ్రీనివాస్ తెలియజేశారు





# శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

- నందీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి ప్రత్యేక పూజలు
- దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యేను సన్మానించి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి):** మహా శివ రాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిటకిటలాడాయి. యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామం లోని నందిశ్వర ఆలయం, శివాలయంలో ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరికలు తీర్చే నడిశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆ భగవంతుడు అందరికీ అష్ట ఆయురారోగ్యాలు కల్పించాలని వెదుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ధనరాజ్ గౌడ్, రాజశేఖర్ రావు, పొలమోని రామకృష్ణ, మహ్మద్ గౌస్, రాఘవేందర్, సాయి తేజ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు**

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గున్ గల్, గడ్డమల్లాయగూడ శివాలయంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డ మల్లయగూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి ఆలయానికి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్య జీవితంలో వారానికి ఒక్కసారైనా దేవాలయాల్లో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మల్లయ్య గూడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇక్కే శరమంద, మాజీ సర్పంచ్ ఇక్కె మల్లేష్, యార అశోక్, ఆచ్చన యాదయ్య, యార జంగయ్య, పాండు రంగారెడ్డి, బీరప్ప, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు









# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు,
- రాహుల్ గాంధీ పేరిట పూజలు
- జాతరలో చిన్న నాటి మిత్రులతో కలసి మిఠాయిలు కొనుక్కొని సందడి
- మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర ప్రజలు సబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని, అభివృద్ధి చెందాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలో నీ శివాలయం లో, చింతకాని మండలం నేరేడ, ముదిగొండ మండలం వల్లభి శివాలయాల్లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులందరి పేరుపేరునా డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. వారంతా సుభిక్షంగా ఉండాలని, మంచి కీర్తిని గడించాలని డిప్యూటీ సీఎం పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** మెదక్- -నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు, కరీంనగర్లో 103కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్ లో స్వీకరణకు సర్వం సిద్ధం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మెదక్- -నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుందని, ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. హుజరాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘా తో పాటు కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**ప్రత్యేక సెలవు**

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు.ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు

# కూకట్‌పల్లి పాత శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్, గొట్టెముక్కల వెంకటేశ్వరరావులు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్పల్లి గ్రామంలోని (పాత ) శివాలయం లో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మహాశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, వాసు, మేఘనాథ్, బొట్టు రాజు, బచ్చలి రవి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా దీనబంధు కాలనీ, వెంకటేశ్వర్ నగర్, ఆల్విన్ కాలనీ, ఎల్లమ్మబండ తదితర ప్రాంతాలలోని పలు శివాలయాలలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, చంద్రకాంత్, రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా..

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** బషీరాబాద్ మండల కేంద్రంలో నవన్గి, జీవన్ గి ఏకాంబరేశ్వర దేవాలయము సందర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. నవన్గి లో కూడల సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి రథోత్సవానికి నూతనంగా తయారుచేసిన రతాన్ని హారతులు ఇచ్చి నరికేలాలతో (కొబ్బరికాయ) కొట్టి పూజలు చేసి రథోత్సవ ప్రారంభం చేసిన తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ లిపట్నం మహేందర్ రెడ్డి . అలాగే జీవన్ గి గ్రామంలోని సంగమేశ్వర దేవాలయంలో హారతులు ఇచ్చి పూజలు చేశారు. ఏకాంబరేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, గాండ్ల వీరన్న, రవీందర్ రెడ్డి, వేణు పంతులు, రాజశేఖర్ రెడ్డి, ఈడికి వెంకటయ్య, ప్రశాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, మహేందర్, బుచ్చిరెడ్డి, మహేందర్ రెడ్డి, రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ హనుమంతు, తాండూర్ నాయకులు భగవాన్, రఘు, రవి, జీవన్గి మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు బహుమతులు
- శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జి రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు గత సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ చెక్కులు పంపిణీ చేశారు. కొండాపూర్ లోని మసీదుబండలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ సమక్షంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. 2023-24 సంవత్సరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని మొదటి ఉత్తీర్ణత మార్కులు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు చెక్కుల అందజేశారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా గెలవడం మనందరం చేసుకున్న అదృష్టం అని, ఆయనకు ప్రభుత్వ పాఠశాలలన్నా, పేద విద్యార్థులన్నా ఎనలేని ప్రేమాభిమానాలు ఉంటాయని అన్నారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు పరిధిలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు ఆయన సొంత ఖర్చులతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, నిరుపేద విద్యార్థులకు చదువు కోసం వారి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఉత్తమ పార్లమెంటు సభ్యులుగా పనిచేస్తూ మన నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు రాబడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకై విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో టెలికం అడ్వయిజరీ బోర్డు కమిటీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, రామరాజు, నర్సింగ్ యాదవ్, కేశవరామ్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, మహేష్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్, రాజేష్ గౌడ్, లక్ష్మణ్, వంశీ రెడ్డి, కిషోర్, జితేందర్, శివా సింగ్, గోపాల్ రావు, కమలాకర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# శివుడి దీవెనలతో సుఖ శాంతులతో వర్ధిల్లాలి

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్
- ఆలయాల్లో మహా శివరాత్రి ప్రత్యేక పూజలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలలో గల దేవాలయాల్లో స్థానికులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించి పరమేశ్వరునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మహా శివరాత్రి పండుగ అతి పవిత్ర దినం అని, శివుడికి అత్యంత ఇష్టమైన రోజు అని తెలిపారు. శివరాత్రి నాడు వాడ వాడలా ఉపవాస దీక్షలతో, జాగారంతోఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పరవశించే పవిత్రమైన రోజు అని అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతోజీవించాలని ప్రార్థిస్తున్నానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారుఈ మహా శివరాత్రి వేడుకల్లో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ నాయకులు రంగరాజు, మహేశ్వర్ రెడ్డి, సురేష్ కుమార్, మాణిక్ రెడ్డి, కోటి రెడ్డి, అక్షయ్, నాగరాజు, ప్రశాంత్ నగర్ కాలనీ నాయకులు దాసరి గోపీకృష్ణ, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు

# దినబంధు కాలనీలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం కూకట్ పల్లీ దినబంధు కాలనీ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక శివరాత్రి పూజల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు కార్యకర్తలతో కలిసి పాల్గొని, భక్త మార్కండేయ స్వామివారికి అభిషేకం నిర్వహించి స్వామి వారి దివ్య దర్శనం గావించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన హృదయంతో మహాశివుని పూజించడంతో ఆయన మనకున్నటువంటి కష్టాలను తొలగించి శాంతిని అనుగ్రహించి, అంతులేని ఆనందాన్ని కలిగిస్తాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోడా అశోక్, బిజెపి సీనియర్ నాయకులు నామాల శ్రీనివాస్, దానబోయిన నర్సింగ్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఓర్వలేకనే మాపై తప్పుడు ప్రచారం- కటికూరి కృష్ణ గౌడ్

**శంషాబాద్ నవభూమి :** ఓర్వలేకనే మాకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పెద్ద తుప్పర గ్రామానికి చెందిన కటికూరి కృష్ణ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామం 1982 సంవత్సరంలో వర్కల అంజయ్య వద్ద గ్రామ కంఠంలోని 400 గజాల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు 400 గజాల స్థలం చుట్టు ఇరువైపులా రోడ్డు వెళ్లగా 200 గజాలు మాత్రమే మిగిలిందన్నారు. అయినా అప్పటినుంచి ఆ స్థానంలో కటుకూరి కృష్ణ గౌడ్ ప్రహరీ గోడ నిర్మించుకొని కబ్జాలో ఉన్నానని గతంలో కూడా తనపై కావాలని కొందరు ఆరోపణలు చేయడం జరిగిందని గత సంవత్సరంలో గ్రామ పెద్దలంతా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పెద్దల సమక్షంలో ఈ స్థలం కటుకూరి కృష్ణ గౌడ్ అని తీర్మాణ ప్రాప్తం కూడా రాసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన తేరుపల్లి రమేష్ అతని అనుచరులు తమను బెదిరిస్తూ ఈ స్థలం నీది కాదని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న శంషాబాద్ మండల అధికారి పరిశీలించి తన దగ్గర ఉన్న దస్తావేజులన్నీ చూసి ఈ స్థలం నీదేనని చెప్పి రిపోర్ట్ రాస్తానని చెప్పడం జరిగిందిని అన్నారు. కానీ తేరుపల్లి రమేష్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే ఓర్వలేక తనను ఇబ్బంది పెడుతున్నారని, ఇప్పటికైనా తన వద్ద ఉన్న కొనుగోలు చేసిన దస్తా వేదులు చూసి మాట్లాడితే బాగుంటుంది అన్నారు. తనపై, తన ప్లాటు పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు.

# శ్రీశ్రీశ్రీ భగీరథ శివాలయంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం

**రాజేంద్రనగర్-నవభూమి:** శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ గ్రామంలో శ్రీ శ్రీ భగీరథ శివాలయంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణం మాజీ సర్పంచ్ కె లక్ష్మయ్య దేవాదాయ శాఖ వైస్ చైర్మన్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో భక్తి భావంతో శివాలయంలో శివనామస్మరాలతో మారుమోగిన శివాలయం స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించిన గ్రామస్తులు స్వామివారిని దర్శించుకోవడం కోసం గ్రామంలో ఉన్న భక్తులు పోటెత్తారు, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నామని ఎంత ప్రతిష్టమైన అభిషేకాలు కూడా స్వామివారికి అభిషేకం చేస్తున్నారని అన్నారు మహాశివరాత్రి సందర్భంగా గ్రామాలలో నుంచి స్వామివారిని దర్శించుకోవడం కోసం పోటేదుతున్న భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించడానికి ఏర్పాట్లు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ అనేగౌని భాస్కర్ గౌడ్ సురేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి పాండు రంగారెడ్డి కోశాధికారి రవి బండారు సహదేవ్ ముదిరాజ్ అర్జున్ రెడ్డి భజన్ దాస్ సభ్యులు అర్జున్ రెడ్డి సభ్యులు సంతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి

### శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ శివాలయంలో నిర్వహించిన అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొంది ప్రజలందరూ సుఖ శాంతులతో, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రెటరీ గంగల రాధాకృష్ణ యాదవ్, ఊట్ల దశరథ్, కిరణ్, భక్తులు, పాల్గొన్నారు

## పర్లపల్లి లక్ష్మి 5వ వర్ధంతి సందర్భంగా సహాయ వృద్ధాశ్రమంలో రాత్రి భోజనం ఏర్పాటు

### పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పర్లపల్లి నారాయణ ట్రస్ట్ మెంబర్ ఆశా రాణి ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు

**హైదరాబాద్ 26 ఫిబ్రవరి (నవభూమి):** కన్న తల్లి ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని, మియాపూర్ మాతృశ్రీ నగర్ లోని సహాయ వృద్ధాశ్రమంలో, కుమారుడు పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ పర్లపల్లి నారాయణ, కోడలు ట్రస్ట్ మెంబర్ పర్లపల్లి ఆశారాణి రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని 70 మంది పైగా వృద్ధులు వర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ అందజేసిన రాత్రి భోజనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డా. కుసుమ భోగరాజు ట్రస్ట్ కోఆర్డినేటర్ కుసుమ నాని నిర్వాహకులు డా" రఘు హాజరయ్యారు.



# శిల్పారామంలో మహా శివరాత్రి ఉత్సవాలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని మాదాపూర్ లోని శిల్పారామంలో సిద్ధ నాట్య కళా సమితి సుధామాల, వాణి రమణ, రేణుక ప్రభాకర్, చంద్రశేఖర్, అడపా భరణి, నళిని రమణల ఆధ్వర్యంలో "నాట్య అంజలి " ఉత్సవాన్ని నిర్వహించారు. గురువులు సుందరి రవి చంద్ర, డాక్టర్ పేరిణి కుమార్, హైమావతి, జయ కవి, శిరీష, బాలాజీ, శ్రీవల్లి రావు, నివేదిత, శృతికిరణ్ శిష్య బృందాలు లింగాష్టకం, శివ స్తుతి, భో శంభో, రవాణా కృత శివ తాండవం, శంకర గిరిజ పతి, గంగాధరవర, అంగీకారం భువనం, పంచమూర్తి కౌతం, కాలభైరవాష్టకం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషు బాబు, నాట్య మయూరి డాక్టర్ సత్య ప్రియా ముఖ్య అతిథులుగా విచ్చేసి గురువులను, కళాకారులను అభినందించారు.

# శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

### శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :**మహా శివరాత్రి పర్వదనాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజక వర్గం లోని, మూసాపేట్ శ్రీ శ్రీ శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయంలో మహశివరాత్రి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొని మహాశివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు, శ్రీహరి, మైసయ్య యాదవ్, శశిపాల్ సింగ్, నరేష్, శివ చౌదరి, సంధ్య, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

■ ప్రత్యేక పూజలు పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహా శివరాత్రి పర్వదనాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి గ్రామంలోని పాత శివాలయం లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు లు హాజరై పరమ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజక వర్గం లోని వివిధ డివిజన్లలోని శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చలి వేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ







**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** ప్రజలు ఎండలకు, నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి చలి వేంద్రాలు దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లో సత్యవేద ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన తో పాటు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు అందచేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. చలి వేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయన్నారు. బాటసారులు, వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని, వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పేర్కొన్నారు. చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సత్యవేద ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినదించారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, జనంపల్లి పురెందర్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్, సత్యవేద ఫౌండేషన్ మేనేజర్ విజయకుమార్, శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్వర్డ్ రౌస్, పాస్టర్లు మాణిక్యం, కొమ్ము సాగర్, ఆర్పి.దాసు, వినయ్, జాన్, జార్జ్, రమేష్, రవి జెకరియా, భరద్వాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంతనగర్ విశ్వనాథ స్వామి ఆలయం, మూసాపేట్ లోని పాపనాశేశ్వర ఆలయం, ఫతేనగర్ లోని శ్రీ శివాలయం దేవాలయంలో బుధవారం నిర్వహించిన మహశివరాత్రి వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ జన సేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భోగాది వెంకటేశ్వరరావు, కలిగినిడి ప్రసాద్, వీరు, భరత్ గౌడ్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 9న రాందేవ్ రావు హాస్పిటల్‌లో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మార్చి 9వ తేదీన జర్నలిస్టు మిత్రులకు, వారి కుటుంబ సభ్యులకు రాందేవ్ రావు హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. బుధవారం కూకట్ పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రి సీఈఓ యోబును ఎర్ర యాకన్నతో పాటు విలేకర్లు నరసింహ యాదవ్, రంజిత్‌లు కలిశారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసుకోదలచినవారు మార్చి 5వ తేదీ లోపు తమ పేరు కుటుంబ సభ్యుల వివరాలు, పత్రిక పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. గుండె, కిడ్నీ, లివర్‌లకు సంబంధం ఉన్న అన్ని రకాల రక్త పరీక్షలు, ఎముకలకు సంబందించిన పరీక్షలు, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, మహిళలకు అన్ని రకాల గైనిక్ పరీక్షలు సుమారు రూ. 30 వేల ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు ఉపయోగించుకోవాలని కోరారు.

# నేరేడ్మెట్‌లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో కార్పొరేటర్ వి శ్రవణ్ ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మహాశివరాత్రి సందర్భంగా నేరేడ్మెట్ ప్రధాన రోడ్డు లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో స్వామివారిని, అమ్మవారిని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న ఇక్కడి ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతోందని ఈ సందర్భంగా ఆలయ రాజ గోపురం నిర్మాణం పెద్ద ఎత్తున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. కార్పొరేటర్ వి శ్రవణ్ ను ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు



ప్రముఖ నిరుద్యోగ కళాకారుల సంఘం నేత దరువు అంజన్న అమ్మకి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర కళాకారుల సంఘం సీనియర్ నేతలు అనువోజు వెంకన్న, నకిరేకంటి కిరణ్ కుమార్, పున్న రమేష్

# పరమశివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహాశివరాత్రి

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయం, ఎల్లమ్మ బండ ఎన్టీఆర్ నగర్ కాలనీ లో గల శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయనతో పాటు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరమేశ్వరునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం. శివుడికి అత్యంత ఇష్టమైన రోజ న్నారు. శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో, జాగారం తో వేడుకలు చేసుకుంటారన్నారు. ఉపవాసాలు, జాగరణ లతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ..మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, నాగరాజు, రామకృష్ణ, జనంపల్లి పురెందర్ రెడ్డి, అల్లం మహేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీ నగరంలో ఒకే రోజులో ఏసి, ఎయిర్ కూలర్ డెలివరీ అందిస్తోన్న క్రోమా

■ సాయంత్రం 6 గంటల్లోపు ఆర్డర్ చేయండి, ఎయిర్ కండిషనర్లు, కూలర్లు ఒకే రోజులో డెలివరీ పొందండి

croma
cromaretail.com
A TATA Enterprise

**హైదరాబాద్, ఫిబ్రవరి ( నవభూమి):** ఈ వేసవిలో, క్రోమా మీ నగరంలో ఒకే రోజులో ఎయిర్ కండిషనర్లు మరియు కూలర్ల డెలివరీతో వేడిని అధిగమించడాన్ని సులభతరం చేస్తోంది. గాడ్జెట్‌లు మరియు చిన్న ఉపకరణాల కోసం దాని త్వరిత డెలివరీ సేవ యొక్క విజయంపై ఆధారపడి, వినియోగదారులు ఇప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ శీతలీకరణ సౌకర్యాన్ని ఆస్వాదించవచ్చు! సౌకర్యవంతమైన రీతిలో ఓమ్నిఛానల్ షాపింగ్ అనుభవాన్ని అందించాలనే తమ కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, క్రోమా ఇప్పుడు మీ సమీప దుకాణాలలో, క్రోమా డాట్ కామ్, టాటా న్యూ యాప్ ద్వారా సాయంత్రం 6 గంటలకు లోపు ఆర్డర్ చేసిన ఎంపిక చేసిన ఏసి లు మరియు ఎయిర్ కూలర్‌లను ఒకే రోజులో డెలివరీలను అందిస్తోంది. ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ (క్రోమా) సీఈఓ శిబాషిష్ రాయ్ మాట్లాడుతూ, "ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ, ఏసి మరియు ఎయిర్ కూలర్ల ను ఒకే రోజులో డెలివరీ చేయటమనేది, మీకు మరింత దగ్గరగా క్రోమాను తీసుకురావడానికి మేము చేస్తోన్న ప్రయత్నాలలో భాగం. దేశవ్యాప్తంగా 28 నగరాల్లో ఒకే రోజు డెలివరీలను అందించనున్నామని వెల్లడించేందుకు మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు. ఈ వేసవి వేడిని అధిగమించండి ! ఏసిలు మరియు కూలర్లపై అదే రోజు డెలివరీని ఆస్వాదించడానికి మరియు ఆలస్యం చేయకుండా సౌకర్యాన్ని ప్రాధాన్యతగా చేసుకోవడానికి మీ సమీపంలోని క్రోమా స్టోర్లలో లేదా క్రోమా డాట్ కామ్, టాటా న్యూ లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయండి.

# ఓల్డ్ ఆల్వాల్‌లో ఘనంగా శ్రీ రామచంద్రస్వామి ఆలయ గోపుర ప్రతిష్ఠ







**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 26 :** ఓల్డ్ ఆల్వాల్ లోనే అతి పురాతనమైన ప్రతిష్టాత్మక శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్ దేవాలయ రాజగోపాల ప్రతిష్ట మహోత్సవమునకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనములతో చిన్న జీయర్ స్వామి వారి కరకమలంల చేత ప్రారంభించారు. బుధవారం జరిగిన కార్యక్రమం ప్రాణ ప్రతిష్ట కుంభ ప్రోక్షణము శ్రీ స్వామివారి అనుగ్రహభాషణం గావించిన చిన్న జీయర్ స్వామి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం నకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈటల రాజేందర్ స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో హాజరైనారు ఈ కార్యక్రమంలో రిత్వికులు ట్రస్ట్ సభ్యులు పరందామ రంగారావు సీతారామరావు తిరుపతిరావు నాగన్న రవీంద్రరావు గోపీకృష్ణ చలపతిరావు పాల్గొన్నారు

## నేరేడ్మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మల్కాజిగిరి జడ్జి, అరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం మల్కాజిగిరి కోర్టు మ్యాజిస్ట్రేట్ అరుణ్ తేజ్ స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తాను స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మెజిస్ట్రేట్ అరుణ్ తేజ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన మెజిస్ట్రేట్ అరుణ్ తేజ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ అమ్మపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

### శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్





**రాజేంద్రనగర్ నవభూమి:** మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో భక్తిభావంతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ శివునికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శివాలయంలో శివలింగానికి పవిత్ర జలం, పాలు, తులసి ఆకులు, బిల్వపత్రాలు మరియు ఇతర పూజా సామగ్రితో అభిషేకం చేయబడింది. ఈ సందర్భంగా శివుని ఆరాధనకు భక్తులు వివిధ ప్రదేశాల నుండి వచ్చి పాల్గొన్నారు. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శివుని కృప, ఆశీర్వాదాలు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు,ప్రజలు శివుని నామస్మరణ చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క పవిత్రతను మరింతగా ఎక్కువ చేసారు. శివాలయం చుట్టూ భక్తి మరియు ఆనందం యొక్క వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో జరిగిన ఈ ప్రత్యేక పూజలు భక్తుల మనస్సులను శాంతి మరియు ఆనందంతో నింపాయి. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరింతగా హైలైట్ చేశారు.

### శివరాత్రి పండుగ సందర్భంగా వెండికొండ సిద్దేశ్వర స్వామి

## దేవాలయానికి పోటెత్తిన భక్తులు







**శంషాబాద్ నవభూమి ప్రతినిది–** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అతి పురాతన శ్రీ వెండికొండ సిద్దేశ్వరాలయం లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ప్రతి సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ప్రత్యేకత 142 సంవత్సరాలకు వచ్చే కుంభమేళా చివరి రోజు శివరాత్రి పండుగ అదేరోజు కావడంతో బుధవారం రోజు ఉదయం 6 గంటల నుండి శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయంతో పాటు అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం ధర్మసాయి మందిరాలకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు ఈ సందర్భంగా శివరాత్రి పండగ రోజున దాదాపు శంషాబాద్ మండలం తో పాటు ఇతర గ్రామాల నుండి 50 నుండి 60 వేల మంది ప్రజలు ఆలయానికి చేరుకొని వినుకొండ సిద్దేశ్వర స్వామి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు మంచినీరు క్యూ లైన్లు శానిటేషన్ అన్ని ఏర్పాట్లను దేవాదాయ అధికారులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు వీఐపీలు వినుకొండ సిద్దేశ్వర స్వామి దర్శించుకున్నారు వీరిలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి సిస్టర్, డిసిపి జగదీశ్వర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి, మీరందరూ వినుకొండలు శ్రీధర్ స్వామి దర్శించుకున్నారు అనంతరం ఆలయ ట్రస్ట్ చైర్మన్ మడపతి నరేందర్ మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చుకుంటే ఏడాది భక్తులు ఎంతో చైతన్యం వచ్చిందని అందులో యువత భారీ సంఖ్యలో హాజరు కావడం సంతోషమని రాత్రి 7 గంటలకు పార్వతి పరమేశ్వరులు కళ్యాణం 9 గంటలకు అగ్నిగుండాలు శివరాత్రి సందర్భంగా ఒక్కపొద్దు వదిలెందుకు వచ్చిన భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పండ్లు మంచినీరు అందజేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం త్రినేత్ర ఫౌండేషన్ అధ్యక్షురాలు మండపాతి పరమేశ్వరి మా ఫౌండేషన్ తరపున భక్తులకు వాటర్ బాటిల్స్ ఫ్రూట్స్ పంపిణీ చేశామని ఆమె తెలిపారు, శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ రామ్ రాజ్ బృందం దేవాలయం వద్ద హెల్త్ క్యాంప్ ఏర్పాటుచేసి భక్తులకు ఎప్పటికప్పుడు మెడికల్ టెస్ట్ నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేశారు అనంతరం డాక్టర్ రామరాజు బృందం వినుకొండ సిద్దేశ్వరాలయాన్ని దర్శించుకుని ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు

### పునరుత్పాదక ఇంధన రంగంలో

## రూ.1700 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన శక్తి గ్రూప్

**హైదరాబాద్, 26 ఫిబ్రవరి, ( నవభూమి)** సోలార్ పంపులు మరియు మోటార్ల తయారీ మరియు సరఫరాదారు అయిన శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్, ఈరోజు మధ్యప్రదేశ్‌లో రూ.1700 కోట్ల గణనీయమైన పెట్టుబడిని ప్రకటించింది. పితంపూర్‌లోని సుమారు 64 హెక్టార్ల పారిశ్రామిక భూమిలో జరగనున్న విస్తరణ ద్వారా పునరుత్పాదక ఇంధన సౌర వేఫర్‌ల నుండి సౌర ఘటాలు, సౌర పంపింగ్ వ్యవస్థలు మరియు విద్యుత్ వాహన భాగాల కోసం అత్యాధునిక తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తారు, ఇది రాష్ట్రంలో భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులలో ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత, శక్తి పంపులు పంపులు, మోటార్లు, సౌర ఫలకాలు, నిర్మాణాలు, వి ఎఫ్ డి లు , ఇన్వర్టర్లు మొదలైన సౌర పంపింగ్ పరిశ్రమ యొక్క అన్ని అవసరాలను తయారు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న దేశంలోనే మొదటి కంపెనీ అవుతుంది. 1982లో స్థాపించబడిన శక్తి పంపులు భారతీయ మార్కెట్లో 40 సంవత్సరాలకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ కంపెనీ గృహ, వ్యవసాయ, పారిశ్రామిక, సౌర మరియు మురుగునీటి పంపులతో సహా విస్తృత శ్రేణి పంపులను అందిస్తుంది, ఇవి విస్తృత శ్రేణి అవసరాలను తీరుస్తాయి. భారతీయ సౌర పంపు మార్కెట్లో గుర్తింపు పొందిన నాయకుడు, శక్తి పంపులు ఇంధన సామర్థ్యం మరియు స్థిరత్వంపై ప్రాధాన్యతనిస్తూ ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. కంపెనీ స్థిరంగా బలమైన ఆర్థిక పనితీరు మరియు లాభదాయకతను ప్రదర్శించింది. శక్తి పంపులు సౌర పంపుల కోసం కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ( ఎమ్మెన్నార్ఈ ) పీఎం కుసుమ్ యోజన యొక్క ఛానెల్ భాగస్వామి కూడా, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలకు దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్ మాట్లాడుతూ, “ఈ ముఖ్యమైన పెట్టుబడి మధ్యప్రదేశ్ మరియు దాని వృద్ధి పథం పట్ల మా అచంచల నిబద్ధతను నొక్కి చెబుతుంది. రాష్ట్రం యొక్క అపారమైన సామర్థ్యాన్ని మరియు దాని అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని మేము విశ్వసిస్తున్నాము. ఈ విస్తరణ పునరుత్పాదక ఇంధనం మరియు ఎలక్ట్రిక్ వాహన రంగాలలో మా స్థానాన్ని బలోపేతం చేస్తుంది, అలాగే గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఈ ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది.”

శక్తి పంపులు మధ్యప్రదేశ్‌లో బలమైన ఉనికిని కలిగి ఉంది, 2500 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది మరియు 04 ప్లాంట్లను నిర్వహిస్తోంది. శక్తి గ్రూప్ ఇప్పటికే రూ. 500 కోట్లకు పైగా స్థిర మూలధన పెట్టుబడిని పెట్టింది. ఈ గ్రూప్ 1200 రకాల పంపులు, మోటార్లు



మరియు కంట్రోలర్‌లను దేశీయంగా అభివృద్ధి చేసింది, ఇది ఆవిష్కరణ మరియు స్థానిక నైపుణ్యంపై దాని దృష్టిని ప్రతిబింబిస్తుంది. భారతదేశంతో పాటు, శక్తి గ్రూప్ యూఏఈ, యూఎస్ఏ వంటి దేశాలలో దాని స్వంత కంపెనీలను కలిగి ఉంది మరియు 100 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతులతో అంతర్జాతీయ కంపెనీ హోదాను సంపాదించింది. ఇటీవల, కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 16,000 కోట్లకు చేరుకుంది, ఇది కంపెనీపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపిస్తుంది.

## మల్లికార్జున ఆలయంలో కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో గల శ్రీ మల్లన్న దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు

## శివయ్యకు పాలభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)** షాపూర్ నగర్ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొనిమాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలసి శ్రీ హనుమాన్ దేవస్థానంలో గల శివలింగనికి పాలభిషేకం చేసిప్రత్యేకపూజలునిర్వహించారు..అనంతరం వేదమంత్రాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి శివనామస్మరణ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.ఆ పరమశివుడు పరమేశ్వరుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.. ప్రతి అణువు చలనం,మరణం ఆ త్రిలోకపతి అనుగ్రహంతో ముడిపడి ఉంది అన్నారు. రాష్ట్రంలో నలుమూలల శివయ్య బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, దుందిగల్ మున్సిపాలిటీ లోని బౌరంపేట వాస్తవ్యులు నవీన్ కుమార్ కి సిఎం రిలీఫ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేష్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్ పాల్గొన్నారు..

# శ్రీ బ్రహ్మారాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

■ ప్రత్యేక పూజలు పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బాలానగర్ డివిజన్ సాయి నగర్ లో శ్రీ బ్రహ్మారాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో, ఫతెనగర్ పాత శివాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్ బాబు, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సభ్యులు జిల్లా శివ కుమార్, చింటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## శివాలయాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాల్ గౌడ్






**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)**మహాశివరాత్రి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం లో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో, మాణిక్య నగర్ లోని శ్రీ కామాక్షి ఏకాంబ్రనాథ్ ఆలయంలో, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగశుభాకాంక్షలనుతెలియజేశారు,పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్,మాణిక్యనార్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్, సభ్యులు సురేష్,ఖలీల్, రాజేష్, నాగరాజ్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రవాసచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎంఎం

# రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

**హైదరాబాద్, 26 ఫిబ్రవరి, ( నవభూమి)** (రోడ్డు భద్రతకు కట్టుబడి, ట్రాఫిక్ నియమాలను పాటించేలా తమ కుటుంబాలను ప్రోత్సహించేందుకు విద్యార్థులు సమూహంగా ఈ ప్రతిజ్ఞ చదవాలి.)

**నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను:**

నేను ఎప్పుడూ రోడ్ భద్రత నియమాలను పాటిస్తూ, బాధ్యతాయుతమైన పౌరుడిగా ప్రవర్తిస్తాను.

నేను నడకకు ఫుట్‌పాత్‌లను ఉపయోగించి, జేబ్రా క్రాసింగ్‌లు ఉపయోగించి, ట్రాఫిక్ సంకేతాలను పాటిస్తాను.

బైసికల్ లేదా ద్విచక్రవాహనంపై ప్రయాణించినప్పుడు లేదా పిలియన్ రైడర్‌గా ఉన్నప్పుడు ఎప్పుడూ హెల్మెట్ ధరిస్తాను.

కారు ప్రయాణంలో ఎల్లప్పుడూ సీటు బెల్ట్ ధరించి, నా తోడు ప్రయాణికులు కూడా అదే విధంగా చేయాలనే విషయాన్ని నిర్ధారిస్తాను.

నేను ఎప్పుడూ కదిలే వాహనంలో నుంచి ఎక్కడం లేదా దిగడం చేయను మరియు సురక్షిత ప్రయాణ పద్ధతులను ఎల్లప్పుడూ పాటిస్తాను.

నేను ఎప్పుడూ రోడ్డు మీద నిర్లక్ష్యంగా పరుగెత్తను, రోడ్ క్రాస్ చేసే ముందు రెండు వైపులా చూస్తాను.

నా తల్లిదండ్రులు మరియు పెద్దలు ట్రాఫిక్ సంకేతాలను పాటించాలనీ, హెల్మెట్లు, సీటు బెల్ట్‌లు ధరించాలనీ ప్రోత్సహిస్తాను.

నా కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా చూస్తాను.

అప్రాయస్థుల డ్రైవింగ్‌ని అనుమతించను మరియు దాని ప్రమాదాల గురించి నా స్నేహితులను చైతన్యవంతులను చేస్తాను.

నా కుటుంబం వేగ పరిమితులను పాటించేలా మరియు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేసేలా గుర్తు చేస్తాను.

నా తల్లిదండ్రులు మరియు పెద్దలు మద్యం లేదా మాదకద్రవ్యాల ప్రభావంలో వాహనం నడపకుండా, అవసరమైతే ప్రత్యామ్నాయ రవాణా ఉపయోగించేందుకు ఒప్పిస్తాను.

నేను రోడ్డు భద్రత రాయబారిగా మారి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుతాను.

ఈ ప్రతిజ్ఞతో, మన రోడ్లను అందరి కోసం సురక్షితంగా ఉంచేందుకు నేను కట్టుబడుతున్నాను.

సురక్షిత రహదారులు, సురక్షిత జీవనలు



మనమందరం కలిసి మార్పు తీసుకురాగలము! రాష్ట్రము లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల పిల్లలచే ప్రతిజ్ఞ చేయించాలి అని ట్రస్మా రాష్ట్ర సలహాదారులు , ఎన్విరాంమెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి. అన్ని పాఠశాల హెడమాస్టర్లను కోరుకుంటున్నారు

## శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన:రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి26: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ఇందిరా నగర్ మార్కండేయ గుట్ట లో మహా శివరాత్రి సందర్భముగా శివుని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ బద్రి రమేష్నారాయణ నరేం దర్శివకుమార్తదితరు నాయకులు పాల్గొన్నారు. గాజులరామారం వివేకానంద నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను దర్శించుకున్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి చిన్న గౌడ్ మురళీకృష్ణ పాల యాదగిరి శ్రీధర్ సంతోష్ కుమార్ సాయిలు సత్యనారాయణ వినోద్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## కీసరగుట్ట భవాని రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న భాజపా రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



**కీసర,ఫిబ్రవరి26,(నవభూమి న్యూస్):** మహాశివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం కీసరగుట్ట భవాని రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న భాజపా రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందాడి సత్తిరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, మున్సిపల్ కార్యదర్శి నక్క కిషోర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, సురేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చిన్న శ్రీశైలం లో దుదిమెట్ల సోమేశ్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం కల్యాణంలోజిహెచ్ఎంసి 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నాను. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి , నాగరాజు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కోరిన కోర్కెలు తీర్చే దైవం భోళా శంకరుడు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శ్రీ దుర్గా చిదంబర నట్నేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన విశేష పూజలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... జలాభిషేకం నిర్వహించిన మాత్రమునే కోరిన కోర్కెలు తీర్చే దైవం ఆ భోళా శంకరుడని, స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా అష్టైశ్వర్యములతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, జగద్గిరిగుట్ట వేంకటేశ్వర దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కాలే గణేష్, బాల మల్లేష్, పులి మహేష్, ఆర్.మల్లా గౌడ్, అనిల్, లోకేష్ రామ్ గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 26:(నవభూమి ప్రతినిధి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు వివిధ ప్రాంతాల్లో గల శివాలయాలను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కి ఆలయ పండితులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పరమశివుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని పరమశివుడిని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ గారు తెలుపుతూ ప్రజల అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్ అందజేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

**గుండాల ఫిబ్రవరి 25 నవభూమి:** గుండాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండాల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య విద్యార్థినీ విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే విషయాలను వివరిస్తూ, ముఖ్యమైన సూచనలు అందచేయడం జరిగింది.

## మంచిరేవుల శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






**రాజేంద్రనగర్ నవభూమి ఫిబ్రవరి 26-** మంచిరేవులలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరభద్ర మచిలేశ్వ స్వామి వారిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దంపతులు దర్శించుకుని శివ అభిషేకం చేశారు, ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి పవిత్రమైన మహిమాన్వితదినమని పేర్కొంటూ, శివుని కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, శాంతి, సమృద్ధితో ఉండాలని ఆకాంక్షించారు. ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థిస్తూ.. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు

## శివనామస్మరణతో మోర్మోగిన శివాలయాలు

### శంబో హరహర శీవశంబో హరహర భక్తతోత్సవం భక్తులతో కిక్కిరిసిన పోయిన శివాలయాలు,

**మేడ్చల్ (నవభూమి బ్యూరో)** శివరాత్రి పర్వదినం రోజు శివనామస్మరణతో నగర్ శివారులో నుంచి శివాలయాలు శివనామస్మరణతో మారో మ్రగాయి. మేడ్చల్ కీసరగుట్ట ఆలయం తో పాటు, శివారులో మేడ్చల్,కీసర, శామిపేట్, కుత్బుల్లాపూర్ ,కుకట్ పల్లి, శేరిలింగంపల్లి , అల్వాల్, మాల్కాజీగిరి, కాప్రా, ఉప్పు ల్, బోడుప్పల్, ఘట్ కేసర్, తోపాటు,ఎల్ బినగర్,దిల్ సుఖ్ నగర్, హయత్ నగర్, రాజేందర్ నగర్ తో పాటు, రంగారెడ్డి జీల్లాలోని చేవెళ్ల, తాండూర్, వికారాబాద్ జీల్లాలోని పరిగితో,పాటు, హైదరాబాద్ పరిధిలో నేటి సికింద్రాబాద్, తార్నాక, విద్యానగర్, బరక్కత్ పుర, ముషిరాబాద్, అమీర్ పేట, సనతనగర్ తదితర ప్రాతాల్లో ని శివనామస్మరణతో మోరుమోగాయి. భక్తులు శివాలయాలకు శివాలింగానికి పాలాభిషేకం చేశారు. స్వామి వారి ఆశీస్సులు పిల్లాపాపలను చల్లగా చూడాలని భక్తులు వేడుకున్నారు. శివాలయం లో పాలాభిషేకాలతోపాటు, రుద్రాభిషేకాలు అర్చన లు తీరు పూజ కార్యక్రమాలు జరిగాయి. భక్తులతో కిక్కిరిసిన పోయిన శివాలయాలు భక్తులకు తెల్లవారుజామున నుంచి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ఆయా ప్రాంతాల్లో ని శివాలయాలను పర్యవేక్షించారు.



# బనిగండ్లపాడులో 2 రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 27:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఎస్సై వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,వైస్ చైర్మన్ పెద్దమళ్ళ మోహన్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్య నారాయణరెడ్డి,గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం,స్నేహ భావం, నాయకత్వపు లక్షణాలు పెంపొందు తాయని అన్నారు.ఈ పోటీలో 35 టీములు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులుబొగ్గుల రామచంద్ర రెడ్డి, ఎదురు కృష్ణా రెడ్డి,బాణాలశ్రీనివాసరావు, శాగం లక్ష్మి కుమార్ రెడ్డి,బొగ్గుల చిన్న శ్రీనివాస రెడ్డి,పెద్ద మళ్ళ రాంబాబు, తాళ్లూరు నాగరాజు,తల్లపరెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ శ్రీనివాసరావు,నాగభూషణ్ రెడ్డి, పీఈటీలు గూడూరు సత్యనారా యణ రెడ్డి, రమేష్ బాబు,తల్లపురెడ్డి గోపి,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**టేకులపల్లి ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) అత్యవసర సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ మార్చి 1 న ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జిల్లా, మండల, గ్రామ గ్రామాన వారికి ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వాళ్ళ త్యాగాల వల్ల వచ్చినందున ఎస్సీ వర్గీకరణ వాళ్లకి అంకితం. మాదిగ జాతి వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తూనే ఉంటుందని అన్నారు. లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం రద్దు కాలేదని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, మార్చి 10 తర్వాత ఎప్పుడైనా జరగవచ్చునని, ఇంకా డప్పులు కొనుగోలు ఆపవద్దని ఆయన అన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఎస్సీ వర్గీకరణ పంపకాలలో లొసుగులను ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ అక్బర్ కి విన్నవించారని, ఎస్సీలలో ఏ వర్గం కూడా అసంతృప్తిగా ఉండకుండా, న్యాయబద్ధంగా సూత్రప్రాయంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఈనెల 24న హైదరాబాదులో మంద కృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగట్ల ఎంకన్న మాదిగ బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

- ప్రత్యేక అతిథిగా చింతల అరుణ సురేందర్ యాదవ్ కార్పొరేటర్







**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** శ్రీశైల మల్లికార్జున సమాజోధన ఫౌండేషన్ ట్రస్ట్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయము జగద్గురు పంచాచార్య వీరశైవ ధార్మిక బసవేశ్వర కాలనీ మమతా నగర్ నాగోల్ లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు వేద పండితులు పులికాంత భరత్ రాజు శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించాము. అని వాలి బసవరాజ్ తెలియజేశారు, అర్చకులు మాట్లాడుతూ రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల రుద్రాభిషేకము ఉదయం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు భ్రమరాంబ సమేత మల్లికార్జున మరకతలింగ స్వామి దేవాలయం లో నిర్వహించాము ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు రోజంతా అందరికీ స్పర్శ దర్శన స్వయం అభిషేకము అవకాశము కల్పించాము అని తెలియజేశారు 7వ, తారీకు భూమి పూజ కార్యక్రమం 5వ తారీఖు నుండి ఏడవ తారీఖు వరకు ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించబడును ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి వర్యులు డీకే శివకుమార్ రాష్ట్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు వీరశైవ సమాజ ప్రముఖులు కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగలరని కోరుతున్నాము అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు. వీర మల్లేష్, కార్యదర్శి,వాలీ బసవరాజ్, కోశాధికారి జగదేవ్ హెర్ మే మట్ కోశాధికారి, కరుణాకర్ గౌరవ అధ్యక్షులు, నేతి మహేష్ రుద్రమదేవి మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు శివశంకర్, ప్రతిధ్వన్ రమేష్,సుబ్బారావు, శ్రీనివాస్, వినోద్ కుమార్, విజయ్ శంకర్, మహేష్ శెట్టి, మల్లికార్జున్, వాలి సాయి, చరణ్ దేశ్, సంజీవ్, సాయి కాల నీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# ఎన్నో ఏళ్ల తరువాత రాతిబావి నీళ్లతో అభిషేకం అందుకున్న శివయ్య

- కాకతీయుల నాటి దేవాలయానికి పునర్ వైభవం తీసుకొస్తా
- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట ఫిబ్రవరి 26 నవభూమి:** దమ్మపేట మండలం గురవాయిగూడెం సమీపంలో దుర్గమ్మ గట్టు పై మహాశివరాత్రి ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కుటుంబ సమేతంగా అతి పురాతన శ్రీ శంకరగిరి దుర్గేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలంలో కాకతీయ వంశంలో చివరి మహారాజు ప్రతాపరుద్రుడు ఆలయానికి సూదుర ప్రాంతంలో రాతిబావిని నిర్మించి ఆ బావిలోని నీళ్లతో స్వామివారికి అభిషేకం చేసేవారు కాలక్రమేణా ఆదరణ కోల్పోయిన ఈ చారిత్రక దేవాలయం శిథిలావస్థకు చేరింది ఈ మహాశివరాత్రి సందర్భంగా పూర్వ వైభవం తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సతీసమేతంగా అత్యంత శ్రమపడి రాతిబావి నీళ్లతో శివయ్య కు అభిషేకం చేయండంతో హర్షాతిరేకాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ కాకతీయుల నాటి ఈ దేవాలయానికి పూర్వవైభవం తీసుకొస్తానని సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 26:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవా..శంభో శంకర అంటూ శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగిన్నాయి.స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ క్రోధి నామ సంవత్సర మా ఘ మాస బహుళ చతుర్దశి బుధవారం మండలంలో మహా శివరాత్రి పండుగను అ త్యంత వైభవంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.భక్తులు తెల్లవారు జాము నే నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి ఇండ్లను శుభ్రపరచుకొని మండల కేంద్రం లోని సాయి నగర్ లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని శంభో శంకర హర హర మ హాదేవా అంటూ శివాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు మేడూరి కిరణ్ కుమార్..కిషోర్ కుమార్ శివుడు జీవిత గాథను భక్తులకు వివరించారు.అదేవిధంగా మండల పరిధిలోని బురద రాఘవపుర గ్రామంలోని పురాతన శివాలయములో కూడా చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు శివనామ స్మరణ మధ్య గోత్రనామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తూతక్కలింగన్నపేట, నాచారం,గార్ల ఒడ్డు,హిమాం నగర్,ఏనుకూరు తదితర గ్రామాలలో ఉన్న దేవాలయాలలో కూడా మహాశివరాత్రి పురస్కరించుకొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.